నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**చీనాబ్ రైల్వే వంతెనపై రైలు**

జమ్మూకశ్మీర్‌లోని చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెనపై తొలిసారి వందే భారత్ రైలు ప్రయాణించింది. నీరు గడ్డ కట్టకుండా ఉంచేలా అత్యాధునిక హీటింగ్ వ్యవస్థలను ఇందులో ఏర్పాటు చేశారు. నదీగర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుపై ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది.

nipuna
Every Wednesday Free Supplement
07.
26 ఫిబ్రవరి 2025
పేజీలు 8

# వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌ను ఏ అంతర్జాతీయ సంస్థ విడుదల చేస్తుంది?

**ఫిబ్రవరి 12 తరువాయి..**

**29. నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టెలేషన్ (NavIC)కు సంబంధించి సరికానిది?**
ఎ. ఎన్ఏవీఐసీని ఇంటర్నేషనల్ రీజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం (ఐఆర్ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు
బి. ఎన్ఏబీఐసీ వ్యూహాత్మక వినియోగదారుల కోసం మాత్రమే స్టాండర్డ్ పొజిషన్ సర్వీస్ (ఎస్‌పీఎస్) అందిస్తుంది
సి. ఎన్ఏవీఐసీ ఎస్‌పీఎస్ సంకేతాలు ఇతర గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం (జీఎన్ఎస్ఎస్)తో పరస్పరం పని చేయగలవు
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) పైవన్నీ

**30. భూమి ధ్రువాల వద్ద ఉష్ణ ఉద్గారాలను అధ్యయనం చేయడానికి నాసా మిషన్లలో దేన్ని ప్రత్యేకంగా రూపొందించారు?**
1) పోలార్ రేడియంట్ ఎనర్జీ ఇన్ ది ఫార్-ఇన్‌ఫ్రారెడ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్ (పీఆర్ఈఎఫ్ఐఆర్ఈ)
2) ఇంటర్‌స్టెల్లార్ బౌండరీ ఎక్స్‌ప్లోరర్ (ఐబీఈఎక్స్)
3) అడ్వాన్స్‌డ్ కంపోజిషన్ ఎక్స్‌ప్లోరర్ (ఏసీఈ)
4) సోలార్ టెరెస్ట్రియల్ రిలేషన్స్ అబ్జర్వేటరీ (ఎస్‌టీఈఆర్ఈవో)


**31. జీఐ ట్యాగ్ పొందినవి, జిల్లాలతో జతపర్చండి?**
ఎ. వెండి నగిషీ 1. సిద్దిపేట
బి. గొల్లభామ చీరలు 2. కరీంనగర్
సి. తేలియా రుమాల్ 3. పుట్టపాక
1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-2, బి-1, సి-3
3) ఎ-3, బి-1, సి-2
4) ఎ-3, బి-2, సి-1

**32. గ్లోబల్ జెండర్ గ్యాప్-2024ను ప్రచురించిన సంస్థ?**
1) వరల్డ్ ఎకనామిక్ ఫోరం
2) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
3) వరల్డ్ బ్యాంక్
4) అంతర్జాతీయ ద్రవ్య నిధి

**33. జీవ వైవిధ్యంపై ఒప్పందం ప్రకారం నగోయా ప్రొటోకాల్ దేనికి సంబంధించినది?**
1) జీవ భద్రత (బయోసేఫ్టీ)
2) జన్యు వనరుల అందుబాటు ప్రయోజనాలు, న్యాయమైన, సమానమైన భాగస్వామ్యం
3) జీవ వైద్య వ్యర్థాలు (బయో మెడికల్ వేస్ట్)
4) వలస పక్షుల సంరక్షణ

**34. తెలంగాణ ఆర్థిక సంఘం చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) సిరిసిల్ల రాజయ్య
2) పొంగులేటి శ్రీనివాస రెడ్డి
3) ఎం హనుమంతరావు
4) కే రామకృష్ణారావు

**35. వరల్డ్ ప్రెస్ ఫ్రీడం ఇండెక్స్ (డబ్ల్యూపీఎఫ్ఐ) 2024కు సంబంధించి సరైనవి?**
ఎ. పారిస్‌కు చెందిన రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ ఈ నివేదికను విడుదల చేసింది
బి. థీమ్- 'ఎ ప్రెస్ ఫర్ ది ప్లానెట్: జర్నలిజం ఇన్ ది ఫేస్ ఆఫ్ ది ఎన్విరాన్‌మెంట్ క్రైసిస్'
సి. వార్షిక డబ్ల్యూపీఐ 2024లో 180 దేశాల్లో భారత్ 179వ స్థానంలో నిలిచింది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి



**36. యునెస్కో ఎంవోడబ్ల్యూ ఆసియా-పసిఫిక్ ప్రాంతీయ రిజిస్టర్‌లో కింది భారతీయ రచనలు ఎన్ని ఉన్నాయి?**
ఎ. రామచరితమానస్ బి. పంచతంత్రం
సి. సహృదయలోకం
1) ఒకటి 2) రెండు
3) పైవన్నీ 4) ఏదీకాదు

**37. కింది వాటిలో సరైనవి?**
ఎ. తార్కాష్ విన్యాసం భారత జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ), అమెరికా ప్రత్యేక కార్యకలాప దళం (ఎస్‌వోఎఫ్) మధ్య ఉమ్మడి తీవ్రవాద వ్యతిరేక విన్యాసం
బి. మేఘాలయలోని ఉమ్రోస్‌లో నిర్వహించిన భారత్-ఫ్రాన్స్ ఏడో ఉమ్మడి సైనిక విన్యాసం
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**38. సుభద్ర పథకం ప్రధాన లక్ష్యం ఏమిటి?**
1) మహిళలందరికీ రూ. 50,000
2) కోటి మంది మహిళలకు మద్దతు
3) విద్యా గ్రాంట్లు
4) మహిళలకు ఆరోగ్య బీమా

**39. 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఉత్తమ చలనచిత్రం అవార్డును గెలుచుకున్న సినిమా?**
1) పొన్నియన్ సెల్వన్-1 2) ఆట్టం
3) కాంతార
4) గుల్‌మొహర్

**40. ఈవోఎస్-08 ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ మిషన్ ముఖ్య లక్ష్యాలు ఏవి?**
1) డిజాస్టర్ మేనేజ్‌మెంట్, నేలతేమ అంచనా
2) డీప్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్, ప్లానెటరీ ఇమేజింగ్
3) శాటిలైట్ కమ్యూనికేషన్, ఇంటర్నెట్ సేవలు
4) ఖగోళ పరిశీలనలు, అంతరిక్ష వాతావరణ పర్యవేక్షణ

**41. మిషన్ మౌసంను ఏ సంస్థ అమలు చేస్తుంది?**
1) పర్యావరణం, అటవీ మంత్రిత్వ శాఖ
2) మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్
3) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ
4) పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

**42. వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌ను ఏ అంతర్జాతీయ సంస్థ విడుదల చేస్తుంది?**
1) వరల్డ్ బ్యాంక్
2) అంతర్జాతీయ ద్రవ్య నిధి
3) వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్
4) ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్

**43. పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగానికి సంబంధించి సరైనవి?**
ఎ. 2024, జనవరి 1న షార్ నుంచి ప్రయోగించారు
బి. పీఎస్ఎల్వీ సీ58 ద్వారా XPOSAT, కేరళకు చెందిన ఎల్‌బీఎస్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు తయారు చేసిన చిన్న ఉపగ్రహం WESATను కూడా నింగిలోకి ప్రవేశ పెట్టారు
సి. XPOSATను వాతావరణ అధ్యయనం కోసం ప్రవేశ పెట్టారు
1) ఎ, బి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**44. కింది వాటిలో సరైనవి?**
ఎ. రాష్ట్ర గేయంగా 'జయ జయహే తెలంగాణ'ను 2024, ఫిబ్రవరి 4న రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది
బి. ఈ పాట రాసిన అందెశ్రీ కరీంనగర్ జిల్లాకు చెందినవాడు
సి. ఇతను కొమ్మ చెక్కితే బొమ్మరా, మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటలు కూడా రాశాడు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి 4) ఎ, బి, సి

**45. కింది వాటిలో సరైనవి?**
ఎ. ఆపరేషన్ శక్తి (పోఖ్రాన్-1) అనేది 1974, మే 18న మొదటిసారి విజయవంతంగా అణుబాంబు పరీక్షకు కేటాయించిన కోడ్ పేరు
బి. ఆపరేషన్ స్మైలింగ్ బుద్ధ (పోఖ్రాన్-2) పరీక్షలు 1998లో భారత సైన్యం పోఖ్రాన్ టెస్ట్ రేంజ్‌లో నిర్వహించిన ఐదు అణుబాంబు పరీక్ష పేలుళ్ల శ్రేణి
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**46. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన మహిళలు, చిన్నారుల కోసం రైడ్ మానిటరింగ్ సర్వీసెస్‌ను ఏ పథకం ద్వారా అమలు చేస్తున్నారు?**
1) మహాలక్ష్మి 2) టీ సేఫ్
3) అమ్మకోసం
4) తెలంగాణ మహిళా శక్తి

**47. కింది వాటిలో సరైనవి?**
ఎ. కజకిస్థాన్‌లోని ఆస్తానాలో షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) భద్రతా మండలి కార్యదర్శుల సమావేశం నిర్వహించారు
బి. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిద్ దోవల్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు
సి. ఇది 16వ సమావేశం
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**48. కింది వాటిలో సరైనవి?**
ఎ. చంద్రయాన్-3ను విజయవంతం చేసిన ఇస్రో సైంటిస్టుల బృందానికి ప్రతిష్ఠాత్మక 'జాన్ ఎల్ జాక్ స్వీగర్ట్' అవార్డు లభించింది
బి. అమెరికాలోని కొలరాడోకు చెందిన స్పేస్ ఫౌండేషన్ ఏటా ఈ అవార్డును అందజేస్తుంది
సి. చంద్రయాన్-3 బృందం తరపున భారత కాన్సుల్ జనరల్ డీసీ మంజునాథ్ ఈ అవార్డును అందుకున్నారు
1) ఎ, బి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**49. తెలంగాణ ప్రభుత్వ ఆరు గ్యారంటీలకు సంబంధించి సరికాని జత?**
1) మహాలక్ష్మి పథకం- ప్రతి నెలా రూ. 2500
2) యువ వికాసం- ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు
3) రైతు భరోసా- 4 వేల పెన్షన్
4) గృహజ్యోతి- 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు

**50. ఏ సంవత్సరం నాటికి భారత్ తన ఆర్థిక వ్యవస్థను 7 ట్రిలియన్ డాలర్లకు రెట్టింపు చేసి ఎగువ మధ్యతరగతి ఆదాయ హోదాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది?**
1) 2030 2) 2031
3) 2032 4) 2035

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 29-1, | 30-1, | 31-2, | 32-1, |
| 33-2, | 34-1, | 35-1, | 36-3, |
| 37-3, | 38-2, | 39-2, | 40-1, |
| 41-2, | 42-2, | 43-1, | 44-2, |
| 45-4, | 46-2, | 47-1, | 48-4, |
| 49-3, | 50-2. | | |

**ఇయర్ రౌండప్ 2024 బిట్స్**

**1. కింది దేశాల్లో శ్రీలంకతో పాటు భారత్ దేనిలో పాల్గొంటుంది?**
ఎ. మిత్రశక్తి బి. స్లినెక్స్ సి. సంప్రీతి
1) ఎ, బి 2) సి
3) బి 4) ఎ, బి, సి

**2. భారత జెండా గురించి కింది వాటిలో సరైనవి?**
ఎ. మొదటి జాతీయ జెండా ఎరుపు, పసుపు, ఆకుపచ్చ చారలను కలిగి ఉంది
బి. పింగళి వెంకయ్య 1919లో ఎరుపు, ఆకుపచ్చ గీతలతో జెండాను రూపొందించారు
సి. ప్రస్తుత త్రివర్ణ పతాకాన్ని 1947, జూలై 22న ఆమోదించారు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి 4) ఎ, బి, సి

**3. ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్ట్ గురించి సరైనవి?**
ఎ. ఇది మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలోని తాపీ నదిపై ఉంది
బి. ఇది దేశంలో అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ పార్క్
సి. ఈ ప్రాజెక్ట్ 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించాలనే భారతదేశ లక్ష్యానికి మద్దతునిస్తూ 2-3 లక్షల టన్నుల $CO_2$ ద్వారా కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది
1) ఎ, బి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**4. బియాలోవీజా ఫారెస్ట్ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల్లో ఒకటి. కింది ఏ దేశాల్లో విస్తరించి ఉంది?**
1) బెలారస్, రష్యా
2) ఉక్రెయిన్, లాత్వియా
3) పోలాండ్, బెలారస్
4) జర్మనీ, ఫ్రాన్స్

**5. హెజ్బొల్లా అనే పదం దేనికి సంబంధించింది?**
1) ప్రపంచ ఆర్థిక సంస్థ
2) లెబనాన్‌లో ఉన్న రాజకీయ, మిలిటెంట్ గ్రూప్
3) అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ
4) ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం

**6. కింది వాటిలో ఎన్ని వాక్యాలు తప్పుగా ఉన్నాయి?**
ఎ. విపత్తు నిర్వహణ చట్టాన్ని 2005లో పార్లమెంట్ ఆమోదించింది
బి. కేంద్ర హోంమంత్రి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఎంఏ) చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు
సి. ఎన్‌డీఎంఏలో వైస్ చైర్మన్‌తో సహా తొమ్మిది మంది కంటే ఎక్కువ సభ్యులు ఉండకూడదు
డి. ఎన్‌డీఎంఏ సభ్యుల పదవీకాలం ఐదు సంవత్సరాలు
1) ఒకటి 2) రెండు
3) మూడు 4) నాలుగు

**7. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురించి ఎన్ని తప్పులు ఉన్నాయి?**
ఎ. ఇది కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని ఒక ప్రత్యేక ఆర్థిక పరిశోధన సంస్థ
బి. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ), ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఎఫ్ఈఎంఏ) నిబంధనలను అమలు చేయడం ఈడీ ప్రాథమిక విధి
సి. ఈడీ ద్వారా ఆస్తులను అటాచ్‌మెంట్ చేయడం కోర్ట్ ఆర్డర్ పొందిన తర్వాత మాత్రమే చేస్తారు
డి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికార పరిధి భారత భూభాగంలోని ఉల్లంఘనలకు మాత్రమే వర్తిస్తుంది
1) ఒకటి 2) రెండు
3) మూడు 4) నాలుగు

**8. ఈవోఎస్-08కు సంబంధించి సరైనది?**
1) ఈవోఎస్-08 అనేది ఎప్పటికప్పుడు వాతావరణ డేటా, అంచనాలను అందించడానికి ఇస్రో ద్వారా ప్రారంభించిన వాతావరణ పర్యవేక్షణ ఉపగ్రహం
2) ఇది ప్రకృతి వైపరీత్యాలను పర్యవేక్షించడానికి, పట్టణ ప్రణాళికను నిర్వహించడానికి ఇస్రో అభివృద్ధి చేసిన భూ పరిశీలన ఉపగ్రహం
3) ఇది గ్రామీణ భారతదేశం అంతటా టెలీకమ్యూనికేషన్ సామర్థ్యాలను మెరుగుపరచడానికి ప్రారంభించిన కమ్యూనికేషన్ ఉపగ్రహం
4) ఇది ఖగోళ వస్తువులు, విశ్వ దృగ్విషయాలను అధ్యయనం చేయడానికి రూపొందించిన ఖగోళ ఉపగ్రహం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-2, | 4-3, |
| 5-2, | 6-1, | 7-3, | 8-2, |

ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్

